**పత్రికా ప్రకటన** **తేది.09.08.2017.**

**భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం సమయంలో విజయ పాల ప్యాకేట్స్ (ట్రేలను)**

**దొంగిలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు**

**వారి వద్దనుండి రూ.15 వేల నగదు స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.09.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, చిట్టినగర్ సెంటర్, కాళేశ్వరరావు మార్కెట్ వైపు పోవు, సిటీ బస్‌స్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో విజయవాడ, కబేళాసెంటర్‌కు చెందిన పొనుగుమాటి రాఘవరాజు (22 సం॥) పైయింట్స్ తయారు చేయు కంపెనిలో పనులు చేస్తున్నట్లు తన స్నేహితుడు అయిన విజయవాడ సిటీ, వైయస్ఆర్ కాలనికి చెందిన అంబేరి మోహన్ (19 సం॥) బైయిండింగ్ పని చేసి జీవిస్తున్నట్లు, వీరిద్దరు చెడువ్యసనాలకు అలవాటు పడి రాత్రి సమయంలో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ ది.03.08.2017వ తేది తెల్లవారు జామున కబేళా సెంటర్ దగ్గరగల పాల బూతు ముందు రోడ్డు ప్రక్కన పెట్టి వున్న 3-విజయ పాల ట్రేలను, మొయిన్ రోడ్డులో ఒక ఇంటి ముందు పెట్టి వున్న 6-విజయ పాల ట్రేలను, మరియొక్క ఇంటి ముందు పెట్టి వున్న 6-విజయ పాల ట్రేలను, మరియు ఇంకొక ఇంటి ముందు పెట్టి వున్న 4-విజయ పాల ట్రేలను మొత్తం 19-విజయ పాల ట్రేలను దొంగిలించినట్లు వెల్లడి కావడంతొ సిసిఎస్ పోలీస్‌వారు ఈ ఇద్దని అరెస్టు చేసి వారి వద్ద రూ. 15,000/-ల నగరు స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడంజరిగింది.

-- xx --